## సహకార విద్యుత్ సరఫరా సంఘం, లిమిటెడ్ ,సిరిసిల్ల

(రి.నెం.748/టి.డి)

సిరిసిల్ల-505 301(రాజన్న సిరిసిల్ల జిల్లా)

దరఖాస్తుదారుని సంఖ్య: 11/ 11-10-2024

దరఖాస్తుదారుని పేరు మరియు వివరాలు : శ్రీ P.విట్టల్ రెడ్డి గారు ,చందాపూర్.

విషయము : డిస్ట్రిబ్యూషన్ మరియు రిటైల్ సప్లై చేస్తున్న కంపెనీల టారిఫ్ ప్రతిపాదన, ఇతర విషయాలపైన అభ్యంతరములు మరియు సలహా గురించి.

సందర్భము : 1.గౌర వనీయ తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ వారి తేదీ 20-09-2024 బహిరంగ ప్రకటన సందర్భంగా

**సమస్య - సలహా**

| క్ర.సం | విషయము | వివరణ |
|---|---|---|
| 1 | తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి భవనాన్ని నిర్మించి మీ సేవలు విస్తృతం చేయడానికి మీరు స్వంత భవనం లో స్థిరమైనందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాము. | ధన్యవాదములు. |
| 2 | ఈ భవనము కోసం స్థలం ఇచ్చిన జెన్కోను, సహకరించిన GHMC, బలంగా సుందరంగా నిర్మించిన CONTRACTORS కు కృతజ్ఞతలు. | కృతజ్ఞతలు. |
| 3 | ERC లో నూతనంగా నియమించబడ్డ సిబ్బందికి శుభాభినందనలు తెలుపుతూ సత్వరమే సేవలు అందించుటకు ప్రక్షితులుగా కావాలని కోరుతున్నాము | గౌరవ తెలంగాణ విద్యుత్ నియంత్రణా మండలి (ERC) లో నూతనంగా నియమించబడ్డ సిబ్బందికి శుభాభివందనములు. |
| 4 | ఆర్టిజన్ ఉద్యోగుల జీతభత్యాలను పెంచాలి. సీనియర్ ఉద్యోగస్తులకు ఉన్న జీతభత్యాలపై చరమ (సీలింగ్) అవధి ఉండాలి. | జీతభత్యాల పెంపుదల అన్నది PRC ఆమోదం ప్రకారంగా అమలు జరుగును. |
| 5 | రైతులు నూతన (ట్రాన్స్ఫార్మర్లు) కనెక్షన్ల కోసం డీడీలు తీసినప్పుడు ORC రూపంలో వేలు లక్షలు కట్టవలసిందిగా నోటీసులు పంపుతున్నారుదానివల్ల రైతులకు వ్యవసాయ రంగంలో తొలి అప్పు విద్యుత్ కోపమే అవుతుంది. సామాగ్రి కూలీల వ్యయం పెరిగినందువల్ల రైతులు చెల్లించే డిడి కి రెట్టింపు చేసి కనీసము మూడు LT పోల్ల దూరానికి అదనపు ఛార్జీలు లేకుండా conection ఇవ్వాలి | 1. ట్రాన్స్ఫార్మర్ అవసరం లేని వ్యవసాయ కనక్షన్ దరఖాస్తు దారులకు వారు చెల్లించిన DD రూపం లోనే మూడు పోల్లు మరియు కండక్టర్ ఎటువంటి అదనపు రుసుము లేకుండా సర్వీసులు ఇచ్చుచున్నాము.<br>2. ట్రాన్స్ఫార్మర్ అవసరం ఉన్న వ్యవసాయ ధరఖాస్తు దారులకు రూపాయలు 70,000/- మినహాయించి, మిగిలిన డబ్బులను ORC రూపం లో కట్టవలెనని తెలియజేయుచున్నాము. |
| 6 | DTR దిమ్మెలు రైతులే నిర్మించుకుంటున్నారు దానిని estimation లో నుండి తీసిపేయాలి. దిమ్మె కోసం కేటాయించిన డబ్బులు అవసరమైనచో ఇతర సామగ్రి కోసం | సెస్ లిమిటెడ్ సిరిసిల్ల పరిధిలో వ్యవసాయ వినియోగదారులకు DTR దిమ్మెల నిర్మాణ విధానం లేదు. |

Scanned with OKEN Scanner

| | | |
|---|---|---|
| | ఉపయోగించాలి | |
| 7 | ట్రాన్స్పార్మర్ నుండి రైతు కనెక్షన్ వరకు గల ప్రక్రియలో మేము ఏమి చేయాలి? డిస్కం ఏం చేస్తుంది? | 1. ట్రాన్స్ఫార్మర్ నుండి దరఖాస్తు దారుని వ్యవసాయ కనక్షన్ వరకు సెస్ వారు పనులు చేయుదురు.<br>2.పోల్ వద్ద నుండి వ్యవసాయదారుని బోర్ వరకు సర్వీస్ వైర్ వ్యవసాయ దారుడే తెచ్చుకుంటే మా సిబ్బంది కనెక్షన్ ఇస్తారు. |
| 8 | Toll Free నెంబర్లు 1800 425 3600, 1800425 0028 లను పునరుద్ధరించాలి. Toll Free నెంబర్లు క్రియాత్మకం (active) చేస్తూ ప్రచారం చేయాలి. ప్రతి ట్రాన్స్పార్మర్ గద్దె పై ప్రధాన కూడల్లో ప్రజలు రద్దీగా ఉండే చోట్లలో టోల్ ఫ్రీ నెంబర్లు రాయాలి. టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేస్తే మీ AE గారికి చెప్పారా అని అడుగుతున్నారు. కాబట్టి ఇలా అడగకుండా బాధ్యతను వారికి అర్థం చేయించండి. విద్యుత్తుకు సంబంధించిన ప్రతి కంప్లైంట్ టోల్ ఫ్రీ ద్వారానే జరిగే విధంగా చర్యలు చేపట్టి పని పూర్తి అయ్యేవరకు పర్యవేక్షణ చేస్తూ సంబంధిత అధికారులను సమాయత్తం చేయాలి. | సెస్ టోల్ ఫ్రీ నెం.18004250104 క్రియాత్మకంగా ఉంది. ప్రతి గ్రామ పంచాయతీ లో టోల్ ఫ్రీ నంబర్ వ్రాయించడానికి తగిన చర్యలు చేపడుతాము. |
| 9 | మొబైల్ అప్లికేషన్ App ద్వారా ఏ విధంగా సమస్యలను పరిష్కరించుకోవచ్చో విరివిగా ప్రచారం చేయాలి. TGSPDCL లో కూడా Mobile App ను ప్రవేశపెట్టాలి. | సెస్ యొక్క మొబైల్ అప్లికేషన్ డెవెలప్మెంట్ ప్రొసెస్ లో ఉంది, త్వరలోనే అమలు చేస్తాము. |
| 10 | ట్రాన్స్ఫార్మర్లు, స్తంభాలు మరియు ఇతర సామాగ్రి రైతుల ద్వారా ట్రాక్టర్లలో తరలింపు చేస్తున్నారు. ఈ పని చేస్తూ ఎందరో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. కాంట్రాక్టర్ల ద్వారా విద్యుత్ సిబ్బంది ద్వారా జరగవలసిన పనులను రైతులతో చేయించి, రైతుల మరణానికి కారకులైన వారు హంతకులే రైతుల యొక్క అవసరాలు, అమాయకత్వాన్ని వాడుకొని ప్రమాదాలకు గురిచేసి హత్య చేస్తున్నారు. ఫీజులు పోయినప్పుడు సకాలంలో సిబ్బంది స్పందించ నందువల్ల పంట నష్టం జరుగుతుందనే ఆవేదనతో ఫీజుల మరమ్మత్తు చేస్తూ ప్రాణాలు పోగొట్టుకుంటున్న వారిని కూడా హత్యలే. వీటిని రైతుల యొక్క తొందరపాటు మరణాలుగా భావించటం కడు సోచనీయం. దానిని నివారించాలి పోల్ల రవాణా చేయించే అధికారులపై కాంట్రాక్టర్ల పై క్రిమినల్ కేసులు పెట్టాలి. ఆపరేషన్ సిబ్బందికి బిల్ కలెక్షన్ బాధ్యతలు అప్పగించి పని భారం పెంచరాదు. | సెస్ నందు:<br>1.ట్రాన్స్ఫార్మర్ లు స్తంబాలు ఇతర సామగ్రిలను కాంట్రాక్టర్ల ట్రాక్టర్ ద్వారా తరలింపజేయుచున్నారు.<br>2. కాంట్రాక్టర్ ల ద్వారా పనులు చేయుచున్నాము.<br>3. ట్రాన్స్ఫార్మర్ ల ఫీజులు పోయినప్పుడు, విద్యుత్ సిబ్బంది ద్వారా ఫీజులు వేయించుచున్నాము.<br>4. సెస్ నందు ఆపరేషన్ సిబ్బంది కి బిల్ కలెక్షన్ బాధ్యతలు అప్పగించుట లేదు. |
| 11 | రైతుల ట్రాన్స్పార్మర్లు కాలిపోయినప్పుడు విద్యుత్ శాఖ వారే తమ వాహనాలలో తెచ్చి బిగించాలి. ఎట్టి పరిస్థితులలో కూడా రైతులను ముట్టుకోనియ్య రాదు. 60 శాతం DTR లు రవాణా చేసామని APR (NFDCL ARR Page No 93) లో తెలిపారు. ఇవి అన్నీ పట్టణ - నగర ప్రాంతాలవే, గ్రామీణ | సెస్ నందు కాలిపోయిన ట్రాన్స్పార్మర్ స్థానం లో నూతన ట్రాన్స్పార్మర్ లను సరఫరా చేయుటకు సెస్ యొక్క 5 సొంత వాహనాలను ఉపయోగించుచున్నాము. సెస్ పరిధిలో ఎక్కడ కూడా రైతులు వారి |

| | | |
|---|---|---|
| | DTR లు రవాణా చేయుటం లేదు. | వాహనాలలో ట్రాన్స్ఫార్మర్ లను తరలించడం లేదు. |
| 12 | లూజు లైన్లను సరి చేస్తూ కాలం చెల్లిన పాత సామగ్రిని తొలగించి కొత్తవి బిగించాలి. | సెస్ సంస్థ పరిధిలో 2015-16 నుండి 2024-25 జుల్లై నాటికి లూస్ లైన్ లను సరిచేయుటకు 13,364 మిడిల్ పోల్ లను ఏర్పాటు చేయడం జరిగింది దశల వారీగా మిగిలిపోయిన లూస్ లైన్ లను సరిచేస్తారు. |
| 13 | వినియోగదారునికి క్యాటగిరి ల విషయంలో అవగాహన కల్పించాలి. అవగాహన కలిపించకుండానే కేసులు పెడుతున్నారు. ఉదా: CHAP CUTTAR లు, గే సంపదకు నీరు తాగించటము | వినియోగదారుడు విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకునే సందర్భంలో నే అట్టి దరఖాస్తు దారుడు ఏ కేటగిరి కి చెందునో తెలియజేస్తున్నాము. |
| 14 | అత్యంత ఎక్కువ ఉన్న టారిఫ్ అడ్వర్టైజ్మెంట్ హోర్డింగ్స్ (Shops) వ్యాపార స్థలాలు దుకాణాల టారిఫ్ లు వేరు. వినియోగదారుల నుంచి అత్యధిక దరలు వసూలు చేసే విమానాశ్రయాలు వారికి అత్యధిక టారిఫ్ గల హోల్డింగు లు ప్రదర్శించే వారు అనుమతి లేకుండా ఇతర కేటగిరీలలో వాడుకుంటున్నారు ఇలాంటి వారిని విడిచిపెట్టి చాప్ కట్టర్ (గడ్డిని ముక్కలు చేసే యంత్రం) ఉపయోగించే రైతులపై కేసులు బుక్ చేయడం విచారకరం. AIport కేటగిరీని వేరు చేయాలి. Airport లోని హోటల్స్ షాప్స్ హోల్డింగ్స్ కేటగిరిని వేరు చేయాలి. బస్టాండ్ రైల్వే స్టేషన్ల సేవలు వేరు చేయాలి. Airport సేవలు వేరు చేయాలి. | గౌరవ తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి, హైదరబాద్ వారు జారీ చేసిన టారిఫ్ ఆర్డర్ ప్రకారం వివిద కేటగిరీలకు టారిఫ్ అమలు చేయుచున్నాము. |
| 15 | టారిఫ్ ల వారీగా కేటగిరీలు అన్ని డిస్కమ్ ఆఫీసులలో ప్రదర్శన చేయాలి. ప్రచారం కూడా చేయాలి. | సెస్ పరిదిలోని అన్నీ సెక్షన్ ఆఫీసు లలో కేటగిరీ వారిగా టారిఫ్ ను ప్రదర్శించుటకు తగిన చర్యలు చేపడతాము. |
| 16 | Connection రిలీజ్ చేసిన తరువాత లిఖితపూర్వకంగా Letter ఇవ్వాలి. అంచనా (ఎస్టిమేట్) కాపీలో ఉన్న సామాగ్రి, మరియు డ్రా చేసిన సామాగ్రి వాడిన సామాగ్రి వేరువేరు గా ఉంటున్నాయి. వినియోగదారుడికి వాడిన సామగ్రి యొక్క వివరాలతో పాటు release లెటర్ ఇవ్వాలి. | Connection రిలీజ్ చేసిన తరువాత లిఖితపూర్వకంగా Letter ఇచ్చుచున్నాము. |
| 17 | CGRF వారి పర్యటనలు పెంచాలి. ముందస్తు ప్రచారం జరగాలి | CGRF పర్యటనల సంఖ్య గురించిన విషయం CGRF పరధిలోనిది.సెస్ పరధిలో CGRF వారి పర్యటనలు ముందస్తు ప్రచారం చేస్తున్నాము. |
| 18 | CGRF ఆర్డర్ల అమలు కొరకు డిస్కమ్ ప్రత్యేక వ్యవస్థ ను ఏర్పాటు చేసి, పని పూర్తి అయిన తరువాత వినియోగ దారుడితో తప్పక ధృవీకరించు కోవాలి. | CGRF ఆర్డర్ల అమలు కొరకు సెస్ ప్రత్యేక వ్యవస్థ ను ఏర్పాటు చేసినాము , పని పూర్తి అయిన తరువాత వినియోగ దారుడి నుండి ధృవీకరణ స్వీకరిస్తాము. |
| 19 | ఆఫీసుల్లోనే పనిచేస్తూ పర్యవేక్షణ కొరకు బయటకు వెళ్ళని వారి కార్ల సౌకర్యాన్ని రద్దు చేసి సామూహిక బస్సు సౌకర్యం | సెస్ సంస్థ లో ఆఫీసుల్లోనే పనిచేస్తూ పర్యవేక్షణ కొరకు బయటకు వెళ్ళని ఆఫీసర్ |

Scanned with OKEN Scanner

| | | |
|---|---|---|
| | కల్పించాలి. | లకు వాహన సౌకర్యం కల్పించడం లేదు. |
| 20 | సబ్ స్టేషన్ నుండి ప్రతి రైతు కనెక్షన్ వరకు స్పూటల్ వైరు లాగాలి | ఇట్టి అంశం మూల ధనవ్యయమునకు సంబంధించినది కావున సెస్ పాలక మండలి సమావేశం లో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటాము. |
| 21 | రైతుల యొక్క సర్వే నంబర్లు, సర్వే నంబర్లను అనుకొని ఉన్న సహజ నీటి వనరులైన ఒర్రెలు, వాగులు, కాలువలలో మోటారు పెట్టుకునేందుకు రైతులు డిడి చెల్లిస్తే అట్టి కనెక్షన్ ఇచ్చిన అధికారులకు నోటీసులు పంపిస్తున్నారు క్రిందికి వృధాగా పోతున్న నీటిని రైతులు వాడుకుంటున్నప్పుడు,అధిక వర్షాలు కురిసినప్పుడు సహజ నీటి ప్రవాహం ఎక్కువైతే నష్టపోయేది రైతే. నీరు అధికమైనప్పుడు భూమి కోతకు గురి అవుతుంది. నీటిఅవసరమున్నప్పుడు ఆ నీటిని వాడుకుంటాడు. అది రైతు హక్కు. ఇట్టి వసతి కొరకై విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలి. | ఇటువంటి సందర్భం లో దరఖాస్తు చేసుకున్నా రైతులకు విద్యుత్ కనెక్షన్ లను ఇచ్చుచున్నాము. |
| 22 | శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు వరద కాలువ పై నూతన కనెక్షన్లు ఇవ్వడం లేదు. రైతులకు జీవనాధారమైన అత్యంత విలువైన భూమిని వరద కాలువ కోసమే ఇచ్చిన రైతులకు ఆ నీటిని వాడుకోవటానికి అడ్డుపడటం విచారకరం. గత ప్రభుత్వం రైతులు మోటార్ల ద్వారా నీరందించుకున్న ఎకరాలను తామే సాగులోకి తీసుకు వచ్చిన విధంగా ప్రకటించుకుంది. రైతులు పంట రక్షణ కొరకు ఎక్కడి నుంచి అయినా నీటిని తరలించవచ్చని చట్టంలో ఉంది. అందుకని అడిగిన వెంటనే నీటివనరుల వద్ద కూడా కనెక్షన్ ఇవ్వాలి | ఇది సెస్ సంస్థ పరధిలోకి రాదు. |
| 23 | డిపార్ట్మెంట్ వారి నిర్లక్ష్యం కారణంగా మరణానికి గురి అవుతున్న "రైతు హత్యలను" ఆపాలి. విద్యుత్ షాక్ కు గురి అయిన చనిపోయిన వారికి ఇచ్చే ఆర్థిక సహాయాన్ని రెట్టింపు చేయాలి. మరణించిన పశువులకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని లక్ష రూపాయలుగా చేయాలి. గొర్రెలు మేకలకు Rs 12000/- చేయాలి . | విద్యుత్ షాక్ కి గురై చనిపోయినవారికి ఆర్థిక సహాయం గౌరవ తెలంగాణ విద్యుత్ నియంత్రణా మండలి ఆదేశాల ప్రకారం చెల్లిస్తున్నాము. |
| 24 | విద్యుత్ షాక్ కు గురి అయి ఆసుపత్రిలో చేరి ప్రాణం దక్కిన వారి ఆస్పత్రి ఖర్చులను డిపార్ట్మెంట్ వారు భరించాలి. వికలాంగులుగా మారితే అతనికి జీవన భృతిని ఇవ్వాలి. | ఇట్టి విషయం లో గౌరవ తెలంగాణ విద్యుత్ నియంత్రణా మండలి ఆదేశాల ప్రకారం చెల్లిస్తాము |
| 25 | సిజిఆర్ఎఫ్ ఫోర్డ్ మెంబర్ కు రోజువారి సిట్టింగ్ Fee ప్రస్తుతం ఉన్న దానిని రెట్టింపు చేయాలి. | ఈ అంశం సెస్ సంస్థ పరధిలోకి రాదు. |
| 26 | ప్రయాణ ఖర్చులు బస్సు రైలు చార్జీలు మరియు వాస్తవ ప్రయాణ సమయం లో అయ్యే భోజన నివాస ఖర్చులు చెల్లించాలి. దీనికిగాను ఒక కిలో మీటర్ కు ఇంత మొత్తం అని నిర్ణయించాలి. | గౌరవ తెలంగాణ విద్యుత్ నియంత్రణా మండలి వారు ఆదేశాలిస్తే అమలు చేస్తాము. |

Scanned with OKEN Scanner

| | | |
|---|---|---|
| 27 | ప్రభుత్వ రంగంలో విద్యుత్ సేవలు కొనసాగాలంటే కాలానుగుణంగా పెరిగిన ధరల వేతనాలు విద్యుత్ కొనుగోలు ఇతర ఖర్చులు పెరిగిన విధంగానే టారిఫ్ కూడా, చెల్లించ గలిగే స్తోమతను బట్టి పెంచాలి. సుదీర్ఘకాలం పెంచకుండా ఉంటే డిస్కంల మనుగడ కష్టం అయ్యి విద్యుత్తు సరఫరా ప్రైవేటు రంగానికి బదిలీ అయ్యే అవకాశం ఉంది. | ఈ విషయాన్ని ప్రతి సంవత్సరం గౌరవ తెలంగాణ విద్యుత్ నియంత్రణా మండలి పరిశీలించి, విద్యుత్ సరఫరా ధరలను నిర్ణయించుచున్నారు. |
| 28 | HD Domestic వినియోగదారులను తప్పుదోవ పట్టించి 33 kv సబ్ స్టేషన్ పెట్టుకోవాల్సి వస్తున్నది. నగరాలలో భూమి కొరత కారణంగా 33 kv సబ్ స్టేషన్ పెట్టుకోలేరు. వాస్తవ వినియోగాన్ని మాత్రమే లెక్కించాలి. కనెక్టెడ్ వినియోగాన్ని లెక్కించరాదు. పైర్ ఎక్విప్మెంట్ ను లెక్కించరాదు. | సెస్ పరిధిలోని అంశం కాదు |
| 29 | TSSPDCL, TSNPDCL CMD లు గా ఐఏఎస్ అధికారులు సేవలు అందించడానికి వచ్చి, వినియోగదారునికి సత్వర నిజాయితీ సేవలు అందించే ప్రయత్నం చేస్తున్నందుకు వారికి ధన్యవాదాలు. | కృతజ్ఞతలు. |
| 30 | TSNPDCL వారు కాలిపోయిన DTR లు రవాణా ఎంత పర్సెంటేజి చేశాము అని, దుర్మరణాలకు కారణాలేంటి అని అన్ని వివరాలు వ్రాశారు వారికి ధన్యవాదాలు, TSSPDCL వారు కూడా వివరాలు ఇవ్వాలి, కరెంటు స్తంభాలు పడి చనిపోయిన రైతుల లెక్క కూడా ఇవ్వాలి. సెస్ సిరిసిల్ల వారు ARR లో వారి లెక్కలు మినహా ఎటువంటి సేవల వివరాలు ఇవ్వలేదు. వారు కూడా అన్ని వివరాలు ఇవ్వాలి. | సెస్ సిరిసిల్ల పరిధిలో 2024-25 ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ నాటికి 900 ట్రాన్స్ఫార్మర్ లు కాలిపోయినవి.ఇట్టి అన్నీ ట్రాన్స్ఫార్మర్ ల స్థానం లో నూతన ట్రాన్స్ఫార్మర్ లు బిగించడం జరిగింది. |
| 31 | క్యాటగిరి SOP వివరాలు అన్ని విద్యుత్తు ఆఫీసుల్లో ప్రదర్శించాలి. | సెస్ పరిధిలో కేటగిరీల వారిగా Standard Of Performance (SOP) వివరాలు అన్ని విద్యుత్తు ఆఫీసుల్లో ప్రదర్శించుటకు తగిన చర్యలు చేపడతాం. |
| 32 | వ్యవసాయ విద్యుత్ సప్లై కాస్టు ఎంత, టారిఫ్ ఎంత. ప్రస్తుతం ప్రభుత్వం చెల్లిస్తున్నది ఎంత తెలియచేయాలి. | వ్యవసాయ విద్యుత్ సప్లై కాస్టు ఎంత, టారిఫ్ ఎంత. ప్రస్తుతం ప్రభుత్వం చెల్లిస్తున్నది ఎంత అనేది తెలియచేస్తాము. |
| 33 | ప్రస్తుత నీటిపారుదల శాఖ వారు HD LIFT ఇరిగేషన్ వారు చెల్లించాల్సిన బిల్లులు వెంట వెంటనే వసూలు చేయాలి. | సెస్ సిరిసిల్ల పరిధిలో LIFT IRRIGATION సర్వీసులు లేవు. |
| 34 | హైదరాబాద్ సౌత్ సర్కిల్ కు సప్లై చేసే విద్యుత్తు ఎంత, వసూలు చేసేది ఎంత వివరాలు ఇస్తూ, వీరి బిల్లులు సరిగా వసూలు చేసే విధంగా చూడాలి. | సెస్ పరిధిలోని అంశం కాదు |

ఎన్. శ్రీనివాస్ రెడ్డి 19/10/24
పరిపాలనా సంచాలకులు
సెస్ లి॥ సిరిసిల్ల

Scanned with OKEN Scanner